


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 339, పేజీలు - 08

శుక్రవారం, మే 2, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# పంతాలకు పోవద్దు, సమ్మె ఆలోచన వద్దు

## - ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారన్న రేవంత్ రెడ్డి
- వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్య
- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయిందన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయమని వెల్లడి
- కేసీఆర్ శాపనార్థాలకు భయపడమన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగుతుందని మళ్లీ సమ్మెలు ఇతర కారణాలతో తప్పు జరిగితే, దానిని పునరుద్ధరించడం కష్టమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంఘాలను హెచ్చరించారు. రవీంద్రభారతిలో మే డే వేడుకల్లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం బాగోలేదని దీనిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగులు మొండి పట్టుదలకు పోకుండా సమ్మె ఆలోచనను విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న చర్యల ఫలితంగా ఆర్టీసీ క్రమంగా లాభాల దిశగా పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో రాజకీయ ప్రేరేపిత వ్యక్తుల విషపూరిత మాటలు నమ్మి సమ్మెకు దిగితే.. ఆర్టీసీ సంస్థ తీవ్రంగా నష్టపోతుందని ఆయన హెచ్చరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించాలని

2లో..




# ఎవర్నీ వదలం, వెతివెతికి చంపుతాము

## - పహల్గామ్ దాడి ఉగ్రవాదులకు అమిత్ షా హెచ్చరిక



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రఘటన తర్వాత భారత్– పాకిస్థాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని యావత్ భారతావని కసిగా రగిలిపోతోంది. ఇక భారత్– పాకిస్థాన్ సరిహద్దులో యుద్ధం ఏ క్షణం ప్రారంభం అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారత్ ఎప్పుడు, ఎలా, ఎక్కడ దాడి చేస్తుందోనని కంటిమీద కునుకు లేకుండా పాకిస్థాన్ భయంతో ఉంది. ప్రస్తుతం పహల్గాం ఉగ్రవాదుల జాడను కనిపెట్టే పనిలో ఎన్ఐఏ నిమగ్నమైంది. ఈ క్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో టెర్రరిజంను అంతం చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఉగ్రవాదులు విజయం సాధించామని అనుకోవద్దని హెచ్చరించారు. ఇది ప్రధాని మోదీ ఇండియా ఒక్కొక్కడినీ లేపేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఓ పిరికిపంద చర్య అని దీన్ని విజయంగా భావించే ఉగ్రమూకలను ఏరిపారేస్తామన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని అణచివేస్తామని స్పష్టం చేశారు. 'దేశంలోని 140 కోట్లమంది భారతీయులు మాత్రమే కాదు. ప్రపంచం మొత్తం భారత్ వెంటే ఉంది. అన్ని దేశాలు ఉగ్రవాదంపై పోరాడుతున్నాయి. టెర్రరిజాన్ని అంతం చేసేంత వరకూ మా పోరాటం ఆగదు' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

# మూసీ మురుగు కనుమరుగు

## - ఊహించని రేంజ్‌లో ప్రణాళిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు.

2లో..

# పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్ తిరస్కరణ

## - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా క్లిష్టమైన సమయమని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌పై కొంత అసహనం వ్యక్తం చేసింది.

2లో..

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

- ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం
- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య
- అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

### కాంగ్రెస్ గత 60 ఏళ్లలో

# చేయలేనిది.. మేం చేస్తున్నాం

## - జనగణనలో కులగణన చేయడం చరిత్రాత్మకం



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపర్నా. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయడానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ సర్కారు పక్కకు పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. 2011 జనగణనలో కులగణనను చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చని చెప్పారు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలను రూపొందించేందుకు

2లో..

# ఈ సారైనా అమరావతి కట్టేనా.? లేక మళ్లీ మట్టేనా.?

- అమరావతిపై ప్రధాని మోదీకి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలు
- గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి
- రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్
- ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల
- విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అమరావతి మట్టిని ప్రధానికి బహుమతిగా పంపుతున్నట్లు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ,

2లో..

# ఇదీ ఓ గెలుపేనా?

## - చంద్రబాబుపై జగన్ ఫైర్

- టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం
- రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ
- కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దారుణమైన పాలన కొనసాగుతోందని సమయం వచ్చినప్పుడు ఏపీ ప్రజలు

2లో..

# ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

## - క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ నాయకుడు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన ఒక క్రిమినల్ కేసును రద్దు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల ప్రాంతంలోని శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్‌కు చెందిన ఒక సెక్యూరిటీ గార్డుపై ఈటల

2లో..

### ప్రధాని మోదీకి సీఎం రేవంత్

# అనూహ్య ప్రతిపాదన

## - కులగణన నిర్ణయంపై రేవంత్ కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జనగణనతో పాటుగా కులగణన చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయం పైన కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా స్పందించింది. తెలంగాణలో ఇప్పటికే కుల గణనను సీఎం రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. దీంతో, ఇప్పుడు కేంద్ర నిర్ణయం పైన స్పందించిన

2లో..

# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

## - ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు




2లో..

# వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

## - గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు



2లో..

# పంతాలకు పోవద్దు, సమ్మె ఆలోచన వద్దు

రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం సాధ్యమైనంత వరకు వారి సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. సంస్థను కాపాడుకునే బాధ్యత ఉద్యోగులపై ఉందని, సమ్మెకు దూరంగా ఉండి సహకరించాలని ఆయన కోరారు. ఇంకా సీఎం ఈ సమావేశంలో మాట్లాడుతూ మనకు ఆరోగ్యం బాగోలేనప్పుడు పత్యం పాటిస్తాం. చికెన్, మటన్, నూనె పదార్థాలు తినకుండా పండ్లు, కూరగాయలు తింటాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా ఇప్పుడు అలాంటి పరిస్థితిలోనే ఉంది. కాబట్టి కొంతకాలం మనం జాగ్రత్తగా ఉండాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. మీరు నా కార్మిక సోదరులు, నా కుటుంబ సభ్యులు మీ పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది మీ మద్దతు వల్లే ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ ప్రభుత్వ ఏర్పాటులో మీ కష్టం, శ్రమ, కృషి ఉన్నాయి. నేను మిమ్మల్ని ఎప్పుడూ వేరుగా చూడలేదు. మీలో ఒకడిగా, మీ కుటుంబ సభ్యుడిగా మీ సంక్షేమం, అభివృద్ధి , భవిష్యత్తు కోసం పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను' అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి ప్రతి నెలా రూ. 18,500 కోట్ల ఆదాయం వస్తోందని. ఆ డబ్బును బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలు, ఉద్యోగుల జీతాలు పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. మిగిలిన డబ్బును ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. సన్న బియ్యం, ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సులు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలా లేదా ఇతర ఆడంబరాలకు ఖర్చు చేయాలా అని ప్రజలను అడిగారు. ప్రజలు ఎలా చెప్తే అలా రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో కార్మికుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, ఈ ప్రభుత్వం ఏర్పడటంలో కార్మికుల పాత్రను ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కార్మికులు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. ఈ క్లిష్ట సమయంలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తే, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ ఎప్పుడూ వృథా కాదు మీకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# మూసీ మురుగు కనుమరుగు

రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది.ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణపై ఎంఆర్డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఉత్తరం వైపు తారామతి బారాదరి, నానక్‌రామ్‌గూడ, ఇబ్రహీంచెరువు, కార్వాన్, నాంపల్లి, నారాయణగూడ, అంబర్‌పేట, రామంతాపూర్, పీర్జాదిగూడ, కొర్రేముల ప్రాంతాల మీదుగా 27.5 కిలోమీటర్ల మేర రూ. 1,054 కోట్లతో ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టనుండగా దక్షిణం వైపు బాపూఘాట్, అత్తాపూర్, చార్మినార్, మలక్‌పేట్, నాగోల్, గౌరెల్లి ప్రాంతాల్లో 15 కిలోమీటర్ల మేర రూ. 1,048.95 కోట్లతో నిర్మాణం చేపడతారు.

నదికి ఉత్తరం, దక్షిణం వైపున నగరంలో రూ. 996.96 కోట్లతో ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.

# పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్ తిరస్కరణ

"దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పౌరులందరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి రావాలి. ఇలాంటి వ్యాజ్యాలు వేసే ముందు వాటి సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలి. మీ చర్యల ద్వారా భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? దేశం పట్ల మీకు కూడా బాధ్యత ఉందని గుర్తుంచుకోండి" అని ధర్మాసనం హితవు పలికింది. ఉగ్రవాద దాడుల వంటి అంశాలను న్యాయ సమీక్ష పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించవద్దని స్పష్టం చేసింది. "ఉగ్రవాద దాడుల ఘటనల విచారణ విషయంలో న్యాయమూర్తులు నిపుణులు కారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసుకుంటాయి" అని ధర్మాసనం పేర్కొంది. అయితే, తాను ఇతర రాష్ట్రాల్లోని కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే ఈ వ్యాజ్యం దాఖలు చేశానని పిటిషనర్ కోర్టుకు వివరించే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశమైతే సంబంధిత హైకోర్టులను ఆశ్రయించవచ్చని సూచించింది. సుప్రీంకోర్టు చేసిన సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.

# కాంగ్రెస్ గత 60 ఏళ్లలో చేయలేనిది.. మేం చేస్తున్నాం

ఉపయోగపడుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో కులగణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్‌లా ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి చెప్పారు.

# ఈ సారైనా అమరావతి కట్టేనా.? లేక మళ్లీ మట్టేనా.?

ఈసారైనా అమరావతి నిర్మాణం జరుగుతుందా? లేక మళ్లీ మట్టి మాత్రమేనా?" అంటూ షర్మిల సూటిగా ప్రశ్నించారు. పదేళ్ల క్రితం శంకుస్థాపన పేరుతో మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో కొట్టారని, ఆశలపై నీళ్లు చల్లి వెళ్లారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపన పేరుతో వస్తున్న మోదీకి, గత హామీలను గుర్తు చేయడానికే ఈ అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామని షర్మిల తెలిపారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారీ 2015 నాటి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవు పలికారు. ప్రధాని మోదీ అమరావతి గడ్డపై అడుగుపెట్టే ముందు, ఇక్కడి మట్టి సాక్షిగా ప్రమాణం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. మరోసారి ఆంధ్రులను మోసం చేయబోనని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.

విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేసిన షర్మిల, ఆ బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తానని ప్రధాని లిఖితపూర్వకంగా సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అప్పుల భారం వద్దని, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రూ. 1.50 లక్షల కోట్లను మూడేళ్ల కాలంలో విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేయాలని కోరారు. అదేవిధంగా, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. గడిచిన పదేళ్లుగా అమలుకు నోచుకోని ఇతర విభజన హామీల అమలుపై కూడా ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఇదీ ఓ గెలుపేనా?

ఇలాంటి పాలనను ఫుట్ బాల్ తన్నినట్టు తంతారని హెచ్చరించారు. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన నేతల సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ భేటీలో కాకినాడ జిల్లా పిఠాపురం, ప్రకాశం జిల్లా మార్కాపురం శ్రీ సత్యసాయి జిల్లాలోని గాండ్లపెంట, చిత్తూరు జిల్లాలోని రామకుప్పం వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. వెన్నుపోటుతో చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం మొదలైందని జగన్ ఆరోపించారు. మామ ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచారని ఆ తర్వాత ప్రజలను వెన్నుపోటు పొడుస్తూనే రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 నెలల చంద్రబాబు పాలనలో రాజకీయాలకు.. వైసీపీ హయాంలో రాజకీయాలకు తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని కానీ ఓడిపోయినా కూడా ప్రజల గుండెల్లో ఉన్నామా లేదా అన్నది చాలా ప్రాముఖ్యమన్నారు జగన్.

వైసీపీ పాలనలో చెప్పిన ప్రతి మాట నెరవేర్చామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్త ప్రతి ఇంటికి గర్వంగా పోగలుగుతాడని కానీ నేడు చంద్రబాబు, ఆ పార్టీ కార్యకర్తలు తమ పాలనలో ఏ ఇంటికైనా వెళ్లి వాళ్ల దీవెనలు, ఆశీర్వచనాలు పొందగలరా అని ప్రశ్నించారు. ఏ ఇంటికైనా వాళ్ల కార్యకర్తలు వెలితే చిన్న పిల్లాడి దగ్గర నుంచి ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తారని విమర్శలు గుప్పించారు. చిన్న పిల్లవాడు నా రూ.15వేలు ఏమయ్యాయని ఓ తల్లి బయటకు వచ్చి నా రూ.18వేలు ఏమయ్యాయని అడుగుతారని అన్నారు. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. చివరికి చిన్న, చిన్న హామీలైన ఉచిత బస్సు లాంటివి కూడా గాలికి ఎగిరిపోయాయని వాపోయారు. ప్రజలు ఆ హామీలు ఏమయ్యాయని అడుగుతున్నారని ఉచిత బస్సు ఉంటే కడప నుంచి విశాఖపట్నం, కర్నూలు నుంచి అమరావతి వెళ్లి వద్దామనుకున్నాం అవి ఏమయ్యాయని అడుగుతున్నారన్నారు. స్కూళ్లలో నాడు–నేడు ఆగిపోయిందని గోరుముద్ద నాణ్యత లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మీడియం పక్కకు పోయిందని ఎనిమిదో తరగతికి వచ్చే సరికి ప్రతి పిల్లవాడికి ట్యాబులు ఇచ్చే స్కీం కూడా అటకెక్కించేశారని వైసీపీ అధినేత అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు పుణ్యమా అని విద్యాదీవెన, వసతి దీవెన గాలికెగిరిపోయాయన్నారు. పేదవాడు ఏ కార్పోరేట్ ఆసుపత్రికైనా వెళ్లి ఉచితంగా రూ.25 లక్షల వరకు చికిత్స చేయించుకునే పరిస్థితి వైసీపీ పాలనలో ఉండేదని ఇప్పుడు 11 నెలల టీడీపీ పాలనలో ఆరోగ్యశ్రీ నాశనమైందన్నారు. నెలకి రూ.300 కోట్లు చొప్పున ఏడాదికి దాదాపు రూ.3500 కోట్లు సుమారుగా బకాయిలు పెట్టారన్నారు. వచ్చే జగన్ 2.0 లో కార్యకర్తకు పెద్ద పీట వేస్తామని.. రాత్రి వచ్చిన తర్వాత పగలు రాక తప్పదని చెప్పారు. కష్టాలు వచ్చిన తర్వాత మంచి రోజులు కూడా వస్తాయని వైఎస్ జగన్ గుర్తు చేశారు.

# ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

రాజేందర్ చేయి చేసుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఘటనకు సంబంధించి బాధితుడైన సెక్యూరిటీ గార్డు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోచారం ఐటీ కారిడార్ పోలీసులు గతంలో ఈటలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థిస్తూ ఈటల రాజేందర్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, వాటి ఆధారంగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అందువల్ల, ప్రస్తుత దశలో కేసును కొట్టివేయడం సముచితం కాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్పించిన వాదనలతో ఏకీభవించింది. ఈటల రాజేందర్‌పై నమోదైన కేసును కొట్టివేయడానికి నిరాకరిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను సంబంధిత దిగువ కోర్టులోనే ఎదుర్కోవాలని ఈటల రాజేందర్‌కు సూచిస్తూ, ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

# పధాని మోదీకి సీఎం రేవంత్ అనూహ్య ప్రతిపాదన

సీఎం రేవంత్ కీలక ప్రతిపాదన చేసారు. ఈ నిర్ణయం క్రెడిట్ తొలి నుంచి ఈ అంశం పైన డిమాండ్ చేస్తున్న రాహుల్ కే దక్కుతుం దని చెప్పుకొచ్చారు. ప్రధానికి ప్రత్యేకంగా అభ్యర్ధన చేసారు.

**- రేవంత్ ప్రతిపాదన**

జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడనని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు.

**- తెలంగాణ మోడల్**

కేంద్రం కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని రేవంత్ సూచించారు. ఇందు కోసం మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు.

**- రాహుల్ కే క్రెడిట్**

తెలంగాణలో మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని రేవంత్ వివరించారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని, కుల గణన విధివిధానాలు బయట పెట్టాలని రేవంత్ డిమాండ్ చేసారు.

# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 10.7 శాతం అధికం. అదేవిధంగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది. ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జులై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి. అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం

# వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

**- గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు కొంత ఊరటనిచ్చాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వ్యాపారాల్లో వినియోగించే 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాయి. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను కూడా సవరించాయి. అయితే, ఇళ్లలో వాడే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎటువంటి మార్పు చేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో కదలికలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. తాజా సవరణ ప్రకారం, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఒక్కో ఎల్పీజీ సిలిండర్‌పై రూ. 14.50 మేర ధర తగ్గింది. ఈ తగ్గింపుతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థల నిర్వహణ వ్యయం స్వల్పంగా తగ్గనుంది.కాగా, సాధారణ ప్రజలు ఇళ్లలో వినియోగించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతుందని కంపెనీలు స్పష్టం చేశాయి. విమానయాన రంగానికి కూడా చమురు కంపెనీలు సానుకూల వార్తను అందించాయి. విమానాల్లో ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధరపై 4.4 శాతం కోత విధించాయి. దీనివల్ల కిలోలీటర్‌కు రూ. 3,954 మేర ధర తగ్గింది. తాజా తగ్గింపుతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర రూ. 85,486.80కి చేరింది. ఏటీఎఫ్ ధరలు తగ్గడం ఇది వరుసగా రెండో నెల కావడం గమనార్హం. గత నెలలో, అంటే ఏప్రిల్ 1న కూడా చమురు కంపెనీలు ఏటీఎఫ్ ధరలను కిలోలీటర్‌పై 6.15 శాతం (రూ. 5,870) మేర తగ్గించాయి. వరుసగా రెండు నెలల పాటు ధరలు తగ్గడంతో విమానయాన సంస్థలకు కొంతమేర నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది

# వడ్ల ధాన్యం కొనుగోలులో జాగ్రత్త తీసుకోవాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

46 పెద్ద పులి మృతి

**నంద్యాల** కొత్తపల్లి(మం) గుమ్మడాపురంలో పెద్దపులి అనుమానస్పద మృతి చెందింది. గుమ్మడాపురం బీట్ నల్లమల అటవీప్రాంతంలో పులి కళేబరం లభించింది. పెద్దపులి 20 రోజుల క్రితం మృతి చెందినట్లు అనుమానం. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్లో ఘటన జరిగింది. వేటగాళ్ల ఉచ్చులో చనిపోయిందా.. అనారోగ్యంతో మృతిచెందిందా విచారిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ఆఫీసర్స్ వినూతన నిరసన

**కోనసీమ** తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ఆఫీసర్స్ తలపెట్టిన నిరసన కార్యక్రమం నాలుగో రోజుకు చేరుకుంది. నాలుగో రోజు కలెక్టరేట్ ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం నుండి నల్ల వంతెన వరకు భారీ ఎత్తున ర్యాలీ చేసి వినూత్నంగా హెల్త్ ఆఫీసర్స్ మోకాళ్ళపై నిలబడి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని ప్రభుత్వం ఇచ్చిన హామీా మేరకు మా న్యాయమైన కోరికలను ఆమోదించి నిలిచిపోయిన గ్రామీణ సేవలను పునరుద్ధించడానికి సహకరించాలని వారు కోరారు.

# చింతలపూడినుంచి అమరావతికి యాభై బస్సులు

**ఏలూరు** .అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజక వర్గం నుండి 50 బస్ లు కార్ లు ఏర్పాటు చెసామని అన్నారు. చింతలపూడి నియోజక వర్గం నుంచి 4000 మందికి పైగా నుంచి వస్తున్నారు. సభకు వచ్చేనవారికి ఉదయం టీ టిఫిన్ మధ్యానం భోజనం ఏర్పాటు చేసారు. ఎండ లు ఎక్కువ వున్నందున ఓఆర్ఎస్, మజ్జిగ పాకెట్స్, బస్సుకు ఒక ఏఎన్ఎం అందుబాటులో వుంటారు అని తెలిపారు, కార్యకకర్తలు, నాయకులు అధికారులు కార్య క్రమం ని విజయవంతం చేయాలని కోరారు

# కార్మికుల గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్

**- ఈ ఎస్ ఐ ఆసుపత్రిని వందకోట్ల నిధులతో అభివృద్ధి చేశా**

**- సౌకర్యాల కల్పనకు ప్రస్తుత ప్రభుత్వం శ్రద్ధ చూపించాలి**

**- అందరి ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి వైసిపి :**

**- మాజీ ఎంపీ భరత్**

**రాజమహేంద్రవరం, మే 1:** కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. కార్మిక శక్తి లేనిదే దేశాభివృద్ధి లేదన్నారు. మేడే సందర్భంగా భరత్ రామ్ నేతృత్వంలో ట్రేడ్ యూనియన్ నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్పా ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కోటగుమ్మం సెంటర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి డీలక్స్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

తొలుత డా వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు చెప్పినట్లు పార్టీ పేరులోనే శ్రామిక ఇమిడి ఉన్న పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రెండున్నరేళ్లు కరోనాతో పోయిందని, మిగిలిన రెండున్నరేళ్లు జగనన్న సహకారంతో చేయదగిన రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసానని అన్నారు. అందులో భాగంగా ఒకప్పుడు వర్షం వస్తే వైద్యానికి కూడా వీలులేని పరిస్థితుల్లో లేని ఈ ఎస్ ఐ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి వందకోట్లతో వందపడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని భరత్ అన్నారు. అయితే అక్కడ సౌకర్యాల కల్పన, సిబ్బంది నియామకం వంటి విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఏదో విమర్శించడం కోసమో మరోదానికోసమో కుకుండా గత జగనన్న ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. మీ అందరి ఆశీస్సులతో మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, జగనన్న సీఎం అవుతారని భరత్ ధీమా వ్యక్తంచేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో 139వ మే డే

**ఎమ్మిగనూరు** మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో 139 వ మేడే దినోత్సవాన్ని పాత మున్సిపల్ ఆఫీస్ ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కే ఇస్మాయిల్ జి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా బి రాముడు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యంలో చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కొరకు కార్మికులు రక్తం చిందించి సాధించారని వారి స్ఫూర్తితో ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మేడే కార్యక్రమాలు జరుపుకుంటున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమేనా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కరోనా సమయంలో రద్దు చేయడం జరిగింది. 2025 సంవత్సరంలో కార్మిక వ్యతిరేక చట్టాలు నాలుగు లేబర్ చట్టాలు అమలు చేయటానికి సన్నద్ధం చేస్తుందని వీటిని వ్యతిరేకించాలని సిఐటియు నాయకులు తెలిపారు కాంట్రాక్టు కార్మికులు హమాలీ కార్మికులు ఆటో కార్మికులు స్కీం వర్కర్స్ బిల్డింగ్ కార్మికులు తదితర రంగాల కార్మికులకు సరైనటువంటి చట్టాలు లేకపోవడం చాలా విచారకరం అన్నారు కనీస వేతన చట్టం గ్రాజువిటీ చట్టం పెన్షన్ చట్టం వారసత్వ చట్టం వీటన్నిటిని కార్మికులు సాధించుకున్నారని తెలిపారు

## సింహాచలం ఘటన బాధిత కుటుంబాలను
# పరామర్శించిన వైఎస్ జగన్

**విశాఖపట్నం** సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహా న్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగు రు ప్రాణాలు కోల్పోవడం, అందులో నూ ఒకే కుటుంబానికి చెందిన నలు గురు ఉండటం అత్యంత బాధాకర మని అన్నారు.మృతుల కుటుంబా లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభు త్వం చందనోత్సవానికి కనీస ఏర్పా ట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు.

## స్టీల్ ప్లాంట్ పోరాటాన్ని
# మరింత ఉధృతం చేస్తాం

**విశాఖపట్నం** మే డే స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోడాని కి పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు.స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ సిఐటియు కార్యకర్తలు మేడే కవాతు ను నిర్వహించారు. మేడే పతాకాన్ని సిహెచ్ నర్సింగరావు ఆవిష్కరించారు.అనంతరం మేడే సభలో సిహెచ్ నర్సింగరావు మాట్లా డుతూ పెట్టుబడిదారి ఆర్థిక విధా నాలను ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షో భం రోజురోజుకీ మరింత తీవ్రమవు తోందని ఆయన అన్నారు. దీని ఫలి తంగానే అనేక పరిశ్రమలు మూత బడుతున్నాయని ఉద్యో గాలు కోల్పోయి నిరుద్యోగం పెరిగి,ఆర్థిక అసమానతలు పెరిగి తద్వారా తీవ్రవాదం, అరాచకాలు పెరుగు తున్నాయని ఆయన వివరించారు. అదేవిధంగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని ప్రదేశాలలో కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా అమలులోకి తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. దీనికి వ్యతిరేకంగా మే 20 జరుగుతున్న దేశవ్యాప్తపు సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపుని చ్చారు.

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.యం




**కమాన్ పూర్** ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలనకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు

## రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో
# ఓ వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం పోలీసు స్టేషన్ ముందు నూతనంగా నిర్మించిన బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ పై నుంచి దూకి వ్యక్తి మృతి చెందాడు. ఫ్లై ఓవర్ పై నుంచి అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తి ఎవరని- రామచంద్రాపురం పోలీసులు పరిశీలిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

# బెట్టింగ్ భూతానికి యువకుడి బలి

**మేడ్చల్** అప్పులు చేసి ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్కు పాల్పడగా..డబ్బులు పోవడంతో మనస్థాపంతో చెందిన యువ కుడు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ యాదగిరి రెండో కుమారుడు రాహుల్ (24) ఇంటర్ వరకు చదివి ఓ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యం తాగడం, ఆన్లైన్ బెట్టిం గ్లకు అలవాటు పడిన రాహుల్ అలియాస్ సన్నీ కొన్ని రోజులుగా అప్పులు చేసి ఐపీఎల్ బెట్టింగ్లో డబ్బులు పెట్టగా నష్టం వచ్చింది. దీంతో రూ.4 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రాహుల్ రాత్రి ఇంట్లో పై పోర్షన్లోని తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విష యాన్ని కుటుంబీకులు గమనించి కన్నీరుమున్నీరయ్యారు.

# సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్** తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుల చావులు కోరుతున్నాడు రేవంత్ రెడ్డి తీరును హెచ్చరిస్తూ బీఆర్ ఎస్వి నాయకులు బషీర్బాగ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు నాగేందర్ కోదాటి మాట్లాడుతూ రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్కు నిద్ర పట్టడం లేదు. కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు.. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక తల తోక లేనటువంటి మాటలు మాట్లాడుతుండని అన్నారు.

15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు రూ. 2,500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, రూ. 15 వేల రైతు భరోసా ఏమైంది..తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని కాంగ్రెస్కు కల్పించిండు కేసీఆర్ కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్..రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే నిన్ను రాష్ట్రంలో తిరగనియ్యం ఈ కార్యక్రమంలో ఃఖీూఎ నాయకులు నితీష్, రాహుల్, అద్వైత్ రెడ్డి, శ్రీకాంత్ రెహమాత్, రాకేష్, తరుణ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు, సినీ దర్శకుడు, భారతరత్న సత్యజిత్ రే

**- నేడు ఆయన జయంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు సత్యజిత్ రాయ్ భారతదేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. ఆతను ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించాడు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో మే 2,1921 న జన్మించిన సత్యజిత్ రాయ్ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, రవీంద్రనాథ్ టాగోర్ స్థాపించిన శాంతినికేతన్ లోని విశ్వభారతి విద్యాలయము లోనూ చదివాడు. వ్యాపార కళాకారునిగా కెరీర్ ప్రారంబించిన రాయ్, లండన్ లో ఫ్రెంచి నిర్మాత జాన్ రెన్వాను కలిసాక, ఇటాలియన్ "నియోరియలిస్టు" సినిమా బైసికిల్ థీవ్స్ తరువాత సినిమాలు తీయడంపై ఆసక్తి పెంచుకున్నాడు.రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది. ఆయనకి దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉంది. తన సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే (కథాగమనము), కేస్టింగ్ (నట సారథ్యము), సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవాడు. సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు.

అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నాడు. 1992లో, అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఆస్కార్) సత్యజిత్ రాయ్కి అకాడమీ గౌరవ పురస్కారం (ఆస్కార్ అవార్డు) అందించారు. గౌరవ ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగానూ, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగప్రముఖునిగానూ నిలిచారు. తాను మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, తన చలనచిత్ర జీవితంలో ఇది అత్యంత గొప్ప విజయంగా ప్రకటించారు.ఏప్రిల్ 23 1992 కొలకత్తా లో మరణించాడు.

## డిప్యూటీ మేయర్ కార్యాలయంలో
# మే డే వేడుకలు

**హైదరాబాద్** మే డే సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మరియు విజయ డైరీ కార్మికులతో కలిసి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మే డే సందర్భంగా కార్మికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు అందిస్తున్న సేవలే మన సమాజ నిర్మాణానికి బలమైన మూలస్తంభాలు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.కార్మికుల ప్రోత్సాహం, ధైర్యంతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. అనంతరం తార్నాక డివిజన్లోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం చేస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందజేశారు.

# విద్యార్థుల మధ్య ఘర్షణ

**హైదరాబాద్** జేఎన్టీయూ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల పైన ఐబీఎస్ లా చదివే విద్యార్థులు దాడి చేశారంటూ విద్యార్థులు ఆరోపించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అమ్మాయి విషయంలో అసభ్యంగా ప్రవర్తించడంతో అమ్మాయి తరపు సభ్యులు కాలేజీకి వచ్చి అడిగారని స్థానికులు తెలిపారు. దీనితో ఇరు వర్గాలకు చెందిన వారికి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు పోలీసులు తెలిపారు.

# నీటి క్వారీలో పడి మరో యువకుడు మృతి

**మేడ్చల్** జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం అటవీ ప్రాంతంలో గల నీటి క్వారీలో పడి 18 ఏళ్ల దత్తు అనే యువకుడు మృతి చెందాడు. కాప్రా కు చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు యువకులు దత్తు, వినయ్ లు వేసవి కాలం కావడంతో ఈత కొట్టడానికి అని జవహార్ నగర్ లోని అడవి ప్రాంతంలో గల నీటి క్వారీ వద్దకు చేరారు. అందులోకి దిగి ఈత కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటి క్వారీలో ఒకరు దత్తు అనే యువకుడు మునిగిపోగా, మరొకరు వినయ్ అనే యువకుడు బయటకు వెళ్లి సమాచారం అందించాడు. ఈత రాకపోవడంతో నీటిలో దత్తు గల్లంతయ్యాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈత బృందాలచే గాలింపు కొనసాగించి, మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు జరుపుతున్నారు.

# ఐస్ క్రీం టేస్టింగ్ పోటీలు

**హైదరాబాద్** అదరహో అనిపించిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. చిన్నా, పెద్దా తేడా లేకుండా కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీం టేస్ట్ చేసి ఫ్లేవర్స్ చెప్పిన పోటీదారులు. హై బిజ్ టీవీ ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఆధ్వర్యంలో జరిగిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. ఐస్ క్రీమ్ లవర్స్ అంతా ఒక్క చోట చేరారు. కళ్ళకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ రుచి చూసి.. దాని ఫ్లేవర్ చెప్పేందుకు పోటీ పడ్డారు. దీంతో, హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నెక్స్ట్ ప్రీమియా మాల్ సందడిగా మారింది. పోటీదారులు, వీక్షకులు కలిపి 1000 మందికి పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సారి మూడో ఎడిషన్ కూ అద్భుత ఆదరణ లభించింది.

# బీసీ సంఘాల సంబురాలు

**హైదరాబాద్** జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై... పలు బీసీ సంఘాలు హైదరాబాద్ లో సంబరాలు చేశాయి. ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో హైదర్ గూడ కూడలి లో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీసీ ఆజాద్ ఐకాస ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర పటేల్, ఢిల్లీ లో 22 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతిఫలం దక్కిందని ఆళ్ల రామకృష్ణ అన్నారు. దశాబ్దాల నిరీక్షణ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జాతి గణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా వేగవంతం చేయాలని మోదీకి విజ్ఞప్తి చేశారు.

# అల్వాల్లో మేడే వేడుకలు

**సికింద్రాబాద్** అల్వాల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు 139 వ ప్రపంచ కార్మికులకు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.అల్వాల్ మున్సిపల కార్యాలయం ముందు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి మేడే వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాపాడుకునే అవసరం ఉందని అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫార్వర్డ్ చేసే విధంగా పోరాడాలని శ్రమజీవుల శ్రమ గుర్తించే విధంగా కనీస వేతనం పెంచే విధంగా కార్మికులు శుభ్రం చేసే కనీస సౌకర్యాలు చెప్పులు గాని బూట్లు గాని అవసరాలు కూడా సరైన సమయానికి ఇవ్వలేక నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని కార్మిక నాయకులు వాపోయారు. అంతేకాకుండా ఎన్ని కార్మిక సంఘాలు పుట్టుకొచ్చిన ప్రభుత్వం మాత్రం మొండి చేయి చూపుతుందని తెలిపారు.

## భూ వివాదంలో ఘర్షణ..
# పలువురికి గాయాలు

**రంగారెడ్డి** హయత్ నగర్ కోహెడ లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గతంలో ప్లాట్ల ఓనర్ల పిర్యాదుతో హైడ్రా కూల్చివేతల చెయగా మళ్ళీ బుధవారం తమ ప్లాట్ల వద్దకి వెళ్ళిన ప్లాట్స్ ఓనర్స్ పై ఫామ్ హౌస్ యజమాని అతని బంధువులు గొడ్డళ్లు, రాళ్లతో దాడికి దిగారు. ఘటనలో పలువురికి తలలు పగిలి గాయాలు అయ్యాయి.

కోహెడ సర్వే నెంబర్ 951,952 లో ప్లాట్స్ ఓనర్స్ కి ఫాంహౌస్ యాజమాన్యకి మధ్య గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తుంది. కోర్టు డిక్రీ ఆర్డర్ లో ప్లాట్స్ క్లీన్ చేస్తుండగా ఫాంహౌస్ నిర్వాహకులు అడ్డుకున్నారు.

## కార్మికులహక్కుల సాధనకు
# సమరశీల పోరాటం చేయాలి

**- సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్**



**కరీంనగర్** పురమల శ్రీనివాస్ చికాగో వీధుల్లో కార్మిక వర్గం చిందించిన నెత్తుటి చారికలు నేటికీ స్ఫూర్తిదాయకమని, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం వంటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మికులపై ఉందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఉద్ఘాటించారు. మే డే సందర్భంగా బొమ్మకల్ గ్రామంలో కాల్వ నరసయ్య యాదవ్ చిత్రపటం వద్ద జరిగిన మే డే వేడుకలో అరుణపతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ, అప్పటి దుర్మార్గపు ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కాలని ప్రయత్నించినా, వారి ఐక్య పోరాటం ముందు తలవంచక తప్పలేదని గుర్తు చేశారు. న్యాయమైన వేతనాలు, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, జీతంతో కూడిన సెలవులు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కార్మిక సంక్షేమ చట్టాలు వంటి ఎన్నో విజయాలు ఆ పోరాటాల ఫలితమేనని ఆయన అన్నారు.నేడు పరిస్థితులు మళ్లీ మారుతున్నాయని, పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా, సమైక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. సమానత్వం కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్క కార్మికుడు భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మికుల హక్కులను హరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.ఆటో రిక్షా, హమాలి కార్మికుల నుండి మొదలుకొని అడ్డా కూలీల వరకు ప్రతి ఒక్క కార్మికుడు "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే చారిత్రాత్మక నినాదంతో స్ఫూర్తి పొంది, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్మిక శక్తికి తిరుగులేదని నిరూపించే సమయం ఆసన్నమైందని పురమళ్ళ శ్రీనివాస్ అన్నారు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బొమ్మకల్ సిపిఐ గ్రామ కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, హమాలి నాయకులు మేకల చంద్రయ్య, రాయమల్లు,పాశం మోహన్, గాలిపెల్లి సుధాకర్, మాదరవేణి సంపత్, పెంటమీద ఐలయ్య, పుట్టపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి
# కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్** బి.అర్.టి.యు, బి.అర్.ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నగరంలో పలుచోట్ల నిర్వహించిన మేడే వేడుకల్లో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు గంగుల కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా మున్సిపల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా వద్ద గల బి ఆర్ టి యు యూనియన్, ఆటో డ్రైవర్ యూనియన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. తదనంతరం సుభాష్ నగర్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం, వ్యవసాయ మార్కెట్లో గల హమాలీ సంఘం ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్లోని ఐఎఫ్టియు కార్పెంటర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొని. జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడతూ.. మీ అందరి ఆశీర్వాదంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కార్మికుల సమస్యలను కృషి చేసేందుకు ఎల్లప్పుడు పోరాటం చేస్తానన్నారు. కేసీఆర్ సీఎంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా గంగుల గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి కార్మికులను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. సంవత్సరన్నర కాలంగా కరీంనగర్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్మికులతో కలిసి త్వరలోనే జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇయ్యనున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ కార్పొరేటర్లు మేచినేని అశోక్ రావు, కుర్ర తిరుపతి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దావ రాజమల్లు, పట్టణ అధ్యక్షులు సంపత్, మున్సిపల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పొన్నం లింగయ్య, ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షులు రాజేందర్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు బొంకురి రాములు, అమరి సంఘం అధ్యక్షులు రమేష్, నాయకులు సంపత్ మల్లేశం కార్మిక సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ ఫలితాల్లో అనుపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ




వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 24 మంది విద్యార్థుల్లో 23 మంది ఉత్తీర్ణులై 96 శాతం విజయశాతం నమోదైంది. ఈ ఫలితాల్లో నలుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, 20 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విట్టల్ స్పందిస్తూ, "ఇది మా పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం.విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శనానికి ఫలితం ఇది" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆర్.కవిత, బి.రమేష్, ఎస్.దేవేందర్, మాన్వాడ శంకర్, కామిని రవీందర్, ఎన్.రమేష్, కె.రజిత, ఎం.లక్ష్మీనారాయణ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు ప్రసంశ పత్రాలు




సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్) గ్రూప్-1, గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు ప్రసంశ పత్రాలు. జిల్లాలో గ్రూప్-1,గ్రూప్-3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అధనవు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణకు అప్పటి టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి.గితే అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లను అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమర్థవంతంగా విధులను నిర్వహించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన తుమ్మల మహేశ్-సరోజన దంపతుల కుమార్తె శృతి వివాహం స్వామితో గురువారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య,రామ్మోహన్ రావు, రాఘవరెడ్డి,చంద్రయ్య గౌడ్, కదిరే శ్రీనివాస్,ప్రతాప రెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్, బిట్ల బాబు, తిరుపతి, ప్రవీణ్, రాములు నాయక్, శివతేజ తదితరులు ఉన్నారు.

## కుల గణన విధి, విధానాలను కేంద్రం తక్షణమే ప్రకటించాలి : బొల్లెపల్లి స్వామి గౌడ్



ఓయూ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణకు సంబంధించిన విధి, విధానాలను అధికారికంగా ప్రకటించే ముందు దేశంలో ఉన్న బీసీ మేధావులను, బీసీ ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి వారి యొక్క ముఖ్యమైన సూచనలను తీసుకొని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో ఉన్న బీసీలను కులాలవారీగా, ఉప కులాల వారీగా, షరతులు పెట్టకుండ లెక్కించాలి. కేంద్ర ప్రభుత్వం లెక్కించే కులగణన మీదనే బీసీల భవిష్యత్తు ఆధారపడి ఉంది కావున విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారి యొక్క వాటా వారికీ చెందాలంటే కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కుల గణనను లెక్కించాలి. దేశంలో అనధికారికంగా బీసీలు 60 శాతం పైగా బిసి జనాభా ఉంది. కేంద్ర ప్రభుత్వం లెక్కించే బీసీ జనాభా లెక్కల లో కనీసం 60 శాతం జనాభా లెక్కలు తెలకుంటే కేంద్ర ప్రభుత్వం తప్పుడు కుల గణన సర్వేగా యావత్ బిసి సమాజానికి అనుమానం కలుగుతుందని బొలెపల్లి స్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, లింగాల మహేష్, శ్రీకాంత్, పండరి, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు.






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ వర్కర్స్ డే అని మరికొన్ని దేశాల్లో కూడా "లేబర్స్ డే"అంటారు.అలాగే మే డే అంటే కార్మికులు,శ్రామికు వర్గాలు జరుపుకునే వేడుకలను అంతర్జాతీయ మే డే గా పిలుస్తారు.కార్మిక దినోత్సవం అంటే కార్మికుల ఉద్యమం,విజయాల వార్షిక రోజు చేసుకునేది మే డే.ఏ రంగంలోనైనా కార్మికులు రోజుకు ఎనిమిది గంటలు పని వేళలు ఉండాలి తప్ప,అతని శ్రమ దొచుకుంటే కార్మిక సంఘాలు ఉద్యమానికి తెర లేపుతుంది.ఒఅలాగే "మే డే"కార్మికులు శ్రామికులు ఉద్యమం చేసిన చారిత్రాత్మక పోరాటాలు , విజయాలను స్మరించుకునే రోజు మే డే అని అంటారు.నిన్న మే డే సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో కార్మిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఎఐటియుసి.భారత దేశంలో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం 139 సంవత్సరాల క్రితం పోరాడి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకురావడం జరిగిందని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తున్నదని దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం చేసే అన్ని పోరాటాల్లో అండదండగా ఉంటామని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ పేర్కొన్నారు.నేడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, బోయిన్ పల్లి మార్కెట్ హామాలి యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు ఎం నరసింహ ఆధ్వర్యంలో తిరుమలగిరి కమ్యూనిటీ హాల్ బోయిన్ పల్లి. వ్యవసాయ మార్కెట్ బోయిన్ పల్లి సర్కిల్ కార్యాలయం జూబ్లీ బస్ స్టేషన్ ల వద్ద జరిగిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి అందిస్తానని మేడే సందర్భంగా తెలియజేశారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి స్వాతంత్రానికి ముందు నుంచి కార్మిక చట్టాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా ఉండే పద్ధతుల్లో నాలుగు కోడ్లను తీసుకురావడం జరిగిందని దానికి వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెకు పిలుపునివ్వడం మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని వారు పేర్కొన్నారు.రాబోవు రోజుల్లో కార్మికులంతా ఐక్యంగా ఉండి కంటోన్మెంట్ బోర్డులో కార్మికుల రెగ్యులరైజేషన్ కోసం పోరాటం చేయాలని అదేవిధంగా బోయిన్ పల్లి మార్కెట్లో హమాలీల సమస్యల కోసం యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం కృషిచేసి హక్కుల్ని సాధించుకోవడానికి కార్మిక వర్గం ప్రతిజ్ఞ పూనాలని వారు పేర్కొన్నారు.ఈ మేడే కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు మార్కెట్ ప్రధాన ద్వారం వద్ద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డిబి దేవేందర్ బోయిన్ పల్లి సర్కిల్ వన్ కార్యాలయం వద్ద కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ జేబీఎస్ దగ్గర శాసనసభ్యులు శ్రీ గణేష్ జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఎన్ ఎల్లయ్య,డి.రాజు,రాజయ్య కంటోన్మెంట్ యూనియన్ నాయకులు బి.వెంకటస్వామి, ధనంజయుడు,నాగరాజు, ప్రసాద్,శేఖర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలు కుటుంబాలకు చల్మెడ పరామర్శ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని పలు బాధిత పలు కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు



క్షేత్రస్థాయిలో పర్యటించి పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం, అనుపురం గ్రామానికి చెందిన కప్పల వంశీ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరుగగా,అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి శ్రీహరి గౌడ్ ఇటీవల మృతి చెందగా, కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పని సత్తయ్య భార్య మృతి చెందిన నేపథ్యంలో, మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొమ్ము ఎల్లయ్య తండ్రి రాజయ్య మృతి చెందగా గురువారం ఆయన వారివారి బాధిత కుటుంబాలను పరామర్శించి,వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఐరన్ స్క్రాప్‌తో మోడీ విగ్రహం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. మే 2న పునర్నిర్మాణ పనులకు మోదీ శంఖుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని సభ వేదిక వద్దకు వెళ్లే సమయంలో ఆయన ప్రత్యేక విగ్రహాన్ని తిలికించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఆటో మొబైల్ స్క్రాప్‌తో చేసిన మోదీ విగ్రహంతో పాటు వెలకమ్ అమరావతి లెటర్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఇందుకోసం ఇప్పటికే ఒక స్టాండ్ ఏర్పాటు చేశారు.తెనాలికి చెందిన సూర్య శిల్ప శాల శిల్పులు కాటూరి వెంకటేశ్వరావు ఆయన తనయులు రవిచంద్ర, సూర్య కుమార్ మోడ్రన్ ఆర్ట్ లో నిష్ణాతులు. ఇప్పటికే ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన మోదీ విగ్రహం కూడా ఉంది. ఆటో మొబైల్ రంగంలో ఉపయోగించే నట్టులు, బొల్టుల సాయంతో ఎత్తైన విగ్రహాలు తయారు చేశారు. ప్రముఖుల విగ్రహాలతో పాటు బైసన్, జీపు, సింహం, సైకిల్ వంటి వస్తువులను స్క్రాప్ తో తయారు చేశారు.

ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అమరావతి వస్తున్న సందర్భంగా లక్షలు ఖర్చు చేసి అనేక విగ్రహాలను తయారు చేశామని వాటిన సభ వద్ద ప్రదర్శనగా ఉంచేందుకు అనుమతి తీసుకున్నట్లు వెంకటేశ్వరావు తెలిపారు.సభ వద్ద మోదీ విగ్రహంతో పాటు ఎన్టీఆర్, బుద్దుడు, సింహం, సైకిల్ తో పాటు తెలుగు దేశం పార్టీ సింబల్ ను కూడా ఐరన్ స్క్రాప్ తోనే తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వీటితో పాటు అమరావతి పేరును కూడా తీగతో ఆకట్టుకునేలా రూపొందించారు. వీటన్నింటిని సభకు వచ్చే ప్రముఖులతో పాటు ఇతరులు తిలకించాలనేది తమ కోరిక అని శిల్పి రవిచంద్ర తెలిపారు. తెనాలి ప్రాంతం శిల్పకళకు పెట్టిందిపేరని గతంలోనూ అనేక అవార్డులు పొందినట్లు శిల్పులు తెలిపారు. మోడీ తో పాటు ఇతరలు విగ్రహాలను ఆకట్టుకునేలా రూపొందించిన శిల్పులను పలువురు అభినందిస్తున్నారు.

## భూభారతి భేటీలో పెట్రోల్ పోసుకున్న రైతు

**సూర్యాపేట** చింతలపాలెం మండలంలో భూభారతి సమావేశం జరుగుతుండగా తన భూమిని వేరే వ్యక్తులకి పట్టా చేస్తున్నారని ఆవేదనతో రెవెన్యూ అధికారుల ముందు పెట్రోల్ పోసుకున్న నాగరాజు అనే రైతు.....రైతు నాగరాజు మాట్లాడుతూ... తన తాత పేరుతో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు దొండపాడు శివారిలో 187, సర్వే నెంబర్ లో ఉన్న తన భూమిని ఏడెకరాలు.. 290 లో 5 ఎకరాలు కొనుగోలు చేయగా.. పాత పానీలో కానీ, రికార్డులలో అన్నిట్లో కూడా తమ పేరే ఉందని కానీ అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తూ తన భూమిని వారికి ఇవ్వకుండా ఏరో వారికి రాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

అంతేకాకుండా భూమిని కూడా కబ్జా చేయడం జరిగిందని తెలిపారు... ఎన్నిసార్లు ఆఫీస్ చుట్టూ తిరిగినా గాని ఎవరూ పట్టించుకోవడంలేదని.. ఇటీవల తమ భూమి కబ్జాకు గురైందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని స్పందించకపోవడంతో నేడు భూభారతి సమావేశంలో తనకు న్యాయం జరగాలంటూ ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపారు..

## రాజీవ్ వికాస పథకం కేటగిరి 1, 2లకు పూర్ రెస్పాన్స్

**కరీంనగర్ :** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు. ఆ రుణాలతో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. జూన్ 2న మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.ఈ పథకానికి సంబంధించి తొలుత కేటగిరీ 1, 2 కింద రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేటగిరీల్లో ఆశించిన దానికంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అందరు దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. కేటగిరీ-1 కింద వంద శాతం రాయితీతో రూ.50 వేల విలువైన యూనిట్లు, కేటగిరీ-2 కింద 90 శాతం రాయితీతో రూ.లక్ష విలువైన యూనిట్లు మంజూరు కానున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ లబ్ధిదారులు 16.23 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఇందులో 1.32 లక్షల దరఖాస్తులు కేటగిరీ-1, 2 కింద వచ్చాయి. ఈ కేటగిరీల కింద 2.8 లక్షల మందికి సహాయం చేయాలన్నది లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం అనుమతులు కూడా మంజూరు చేసింది. కానీ దరఖాస్తులు ఆశించిన దాంట్లో సగం కూడా రాలేదు.ఎస్టీ కార్పొరేషన్ పరిధిలో రెండు కేటగిరీల కింద దాదాపు 62 వేల మందికి లబ్ధి చేకూర్చాలని భావిస్తే.. 4 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదు. ఈబీసీ కేటగిరీలోనూ 33 వేల మందికి లక్ష్యంగా పెట్టుకుంటే.. 2,500 దరఖాస్తులు కూడా రాలేదు. మొత్తంగా అన్ని కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీ-1, 2 కింద నిర్ణయించిన లక్ష్యంలో సగం దరఖాస్తులు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ కేటగిరీల కింద దరఖాస్తు చేసినవారికి రుణాలిచ్చి.. మిగతా నిధుల్ని కేటగిరీ-3, 4 రుణాల కింద సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద రూ.4 లక్షల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తులు అత్యధికంగా వచ్చాయి.

## జవాన్లకు సన్ స్ట్రోక్

**ఖమ్మం :** కర్రె గుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు ముఖ్యమైన నేతలు తలదాచుకున్నారన్న సమాచారంతో.. భద్రతా బలగాలు విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలువురు మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా.. జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.భద్రతా బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్లను ఉపయోగిస్తూ అణువణువు గాలిస్తున్నాయి. గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ వంటి వివిధ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు కూడా రంగంలో ఉన్నాయి. ఈ ప్రాంతం మావోయిస్టులకు సురక్షితమైన స్థావరంగా ఉండటంతో.. భద్రతా బలగాలు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఆపరేషన్ ముగిసే వరకు ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.దాదాపు 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ చేస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచే కర్రె గుట్టలను అన్నీ వైపులా చుట్టుముట్టాయి. కర్రె గుట్టల చుట్టూ తూర్పున భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలు, ఉత్తరాన పూజారి కాంకేర్, పశ్చిమాన ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతున్నది.అయితే గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ములుగు జిల్లాలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బండరాళ్ల కారణంగా మరో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే 40 మందికి పైగా వడదెబ్బకు గురికాగా, ఆర్మీ హెలికాప్టర్‌లో దగ్గర్లోని వెంకటాపురం, భద్రాచలం ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. కొందరిని రోడ్డు మార్గాన వరంగల్‌కు పంపించి చికిత్స అందిస్తున్నారు.కర్రె గుట్టల్లో కూంబింగ్ చేయడం అతి పెద్ద సవాల్ అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. గతేడాది జులైలో కూడా గుట్టల పైకి కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలు.. ప్రతికూల వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఓవైపు ఎండ, మరోవైపు వానలో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల దూరం నడిచారు. ఈ క్రమంలో జవాన్లు నడవలేని స్థితికి చేరుకున్నారు. గుట్టల్లో చిక్కుకున్న వారందరినీ స్థానికుల సహాయంతో గుర్తించి.. ఆర్మీ హెలికాప్టర్లలో హాస్పిటల్స్‌కు తరలించాల్సి వచ్చింది.

## కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

**రంగారెడ్డి :** ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పం దించి రెడ్ మిక్స్ ప్లాంట్ కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెల్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది.

దీంతో దీంతో అధికారులు స్పందించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం. అసలు 111 జీవో పరిధిలో ఉన్న నర్కూడ గ్రామంలో రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ప్లాంటు నిర్వహణ వల్ల ప్రతినిత్యం తీవ్ర వాయు కాలుష్యం,దుమ్ముధూళి రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలు ష్యం పంటల దిగుబడి పై కూడా ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటై న రెడ్ మిక్స్ ప్లాంట్ పై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశాం. ఈ విషయం ఇటీవల నా దృష్టికి వచ్చింది. రెడీమిక్స్ ప్లాంట్ కు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైశ్య సంఘం నాయకులు



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాచూ ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమురవెల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, వాసవి మాత దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చే నెల ఏడో తారీఖు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన

### జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన కూడా చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఇది ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారని చెప్పారు.ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందన్నారు.కులగణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని తెలిపారు. ఇది ఒక్క గొప్ప మార్పుగా భావిస్తున్నాం. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కులగణనతో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించడం జరిగింది. దేశ చరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించారు. కులగణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడి మేరకు కులగణనకు ఒప్పుకుంది. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే శాస్త్రీయంగా కులగణనను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచింది.కులగణన లెక్కల ఆధారంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది.టిఆర్ఎస్ రజతోత్సవ సభలో కాశ్మీర్లో మరణకాండ జరుగుతుంటే, ప్రజలు ఇబ్బంది పడుతుంటే, కుల గణనపై కానీ, ఎస్సీ వర్గీకరణ పై ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను, అయోమయానికి గురి చేశారు అన్నారు. దమ్ముంటే ఒక దళితున్ని గాని బీసీ బిడ్డను గాని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ప్రకటించేది ఉండే. టిఆర్ఎస్ బిజెపి పార్టీలో దమ్మున్న నాయకులు లేరన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,రాజు యాదవ్, అభిపా?న్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, దాడిగా నరేష్, అశోక్, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అంగన్వాడీ టీచర్స్, ఆయాలు.

### జిల్లా నాయకులు బూడిద గణేష్.




మంథని ( ప్రశ్న న్యూస్) అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ప్రకటించిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు... గత 20 సంవత్సరాలుగా ఎండాకాలంలో మే నెల అంతా అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా స్పందించిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క , 30వ తేదీన అంగన్వాడీ కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ఇస్తున్నామని ప్రకటించారు .దీనికి హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు మంథని కి వచ్చిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ తరపున శాలువా కప్పి ధన్యవాదాలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద గణేష్ ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు బి వనజారాణి, జి జ్యోతి ప్రాజెక్టు నాయకులు సులోచన, శోభ కృష్ణకుమారి, శ్యామల ,స్వరూప, హరిత, సుగుణ, కనకలక్ష్మి,, రవి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం.

### బూడిద గణేష్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో మే డే ను ఘనంగా నిర్వహించారు మంథని పురవీధులనుండి ర్యాలీ నిర్వహించారు గాంధీ చౌక్ లో సిఐటియు సీనియర్ నాయకులు చింతల గోవింద్ ఆర్టీసీ డిపో వద్ద ఎస్డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు ఆంజనేయులు జెండావిష్కరణ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ మే డే స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాట పూర్తితో కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య నాయకులు చిప్పకుర్తి చందు సింగారపు గట్టయ్య మల్లేష్ అనిల్ అజయ్ రాజయ్య పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు.




మంథని ( ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం మంథని పట్టణంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంథని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి భవాని ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలను న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి భవాని మాట్లాడుతూ. కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ జూనియర్ సివిల్ జడ్జీ కీర్తి సింహ, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి బి. అనురాధ, బార్ అసోషియేషన్ అధ్యక్షులు హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, ఎపిపి సందీప్, ఎజీపి బి.ఆంజనేయులు, సహాయ కార్మిక సంక్షేమ అధికారి రవీందర్, న్యాయవాదులు శశి భూషణ్ కాచే, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకోవాలి

### - సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ లు
### - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మేడే స్ఫూర్తితో కార్మిక తమ చట్టాలను, హక్కులను కాపాడుకోవాలని, అందుకు అందరూ కార్మికులు ఐక్యంగా పోరాటం నడపాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణం, వివిధ గ్రామాలలో ఘనంగా జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు పండుగగా జరుపుకోవాలన్నారు. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే - మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు. ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మేము ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఈ ఊష కోతలు తడిసినటువంటి జెండానే ఎర్రజెండాగా ఆవిర్భావించిందన్నారు. తర్వాత క్రమంలో పరిశ్రమలు పనిచేసే కార్మికుని గుర్తు సుత్తి పొలంలో పనిచేసే రైతు గుర్తు కొడవలిగా ఈ జెండాలో ఆవిర్భావించాయన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంతల పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాట పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు.

ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా, వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక కార్పొరేట్, మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను, పాలకవర్గాలను కూల్చడానికి, కార్మికులు వారి హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి, కార్మిక వర్గ ఐక్యతను చాటడానికి అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఈ మేడే రోజున జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. కార్మిక వర్గ 4 లేబర్ కోడ్ ల రద్దుకై, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకై కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, పుష్ప, రాములు, రిజ్వనా,

## పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

### - కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు




కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా కేపీహెచ్బి కాలనీ 9 వ ఫేస్ నుండి ఫోరమ్ సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సూర్య ఉదయం తెలుగు దినపత్రిక ఎడిటర్ బాషా, సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో కేపీహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, ఎస్ ఎస్ ప్రాపర్టీస్ డైరెక్టర్ తాజుద్దీన్, స్థానిక విలేకరుల తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించాడం జరిగింది. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని, వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని తెలియచేసారు.అనంతరం తాజుద్దీన్ మాట్లాడుతూ దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని అని అన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం జేఎన్టీయూ హెచ్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తునామాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయమైన మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మరో సారి ఇలాంటివి పునరావృతం కాకుండా పాకిస్థాన్ ఉగ్రవాదులకు సరైన బుద్ధి చెప్పాలని వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేల యుద్ధమే ప్రకటించిన విద్యార్థి నాయకులం అందరం కూడా భారతీయులుగా యుద్ధంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు జీ ఎల్ ఎన్ రెడ్డి, ఆర్ కే చౌదరి, శ్రీకాంత్, విలేకరులు కిరణ్, క్రాంతి కుమార్, దుర్గ ప్రసాద్, మహేందర్, రమేష్ యాదవ్, కోటేష్, పలు హాస్టల్ లోని యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదం సీఎం నివాసంలో ఘనంగా అభినందనలు

### - వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఘన కార్యక్రమం నిర్వహించబడింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సలహాదారు కే. కేశవరావు,మంత్రివర్గ సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, “తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం ఇప్పుడు దేశానికి మార్గదర్శకంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మొదటిసారి సమగ్ర కులగణన జరగడం గర్వకారణం” అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా వెనుకబడిన వర్గాల కోసం ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ గణన ద్వారా వాస్తవిక సమాచారాన్ని సేకరించి, ఆ వర్గాల అభివృద్ధికి అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు ఇది కీలకంగా నిలవనుందని పేర్కొన్నారు. నిర్ణయం సాధన దిశగా ముఖ్యమంత్రి చూపిన పట్టుదల, దృఢ సంకల్పాన్ని నేతలు ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ఈ చరిత్రాత్మక కదలిక దేశమంతటా చర్చనీయాంశంగా మారిందని అభిప్రాయపడ్డారు.

# 'హిట్ 3 ది థర్డ్ కేస్ 'మూవీ రివ్యూ

'హిట్' ఫ్రాంఛైజీలో భాగంగా నాని కథానాయకుడిగా నటించిన చిత్రం 'హిట్-3'. పూర్తి మాస్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్‌గా మాస్ అవతార్‌లో కొత్త కోణంలో నటించాడు. మాస్ ఇమేజ్ కోసం తాపత్రయపడుతూ, రక్తపాతం, హింసను అధికంగా జత చేస్తూ నాని హీరోగా రూపొందిన 'హిట్-3' చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇక ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుందా? అర్జున్ సర్కార్‌గా నాని మెప్పించాడా? లేదా తెలుసుకుందాం.

**కథ:** అర్జున్ సర్కార్ (నాని) సీన్సియర్ పోలీస్ అధికారి. ఎస్పీగా పనిచేస్తున్న ఆయన కశ్మీర్ నుండి వైజాగ్‌కు బదిలీతో వస్తాడు. కానీ అత్యంత క్రూరంగా కొన్ని హత్యలు చేస్తూ వాటిని వీడియోలుగా షూట్ చేస్తుంటాడు అర్జున్ సర్కార్. అంతేకాదు తను చేసిన హత్యలను తనే ఇన్వేస్టిగేషన్ కూడా చేస్తుంటాడు. గతంలో జమ్మూ కాశ్మీర్‌లో ఎస్పీగా విధులు నిర్వర్తించిన అర్జున్ సర్కార్‌కు అక్కడ ఓ భయంకరమైన హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అంతేకాదు అదే విధంగా దేశవ్యాప్తంగా మరో 13 హత్యలు జరుగుతాయి. ఇక ఈ హత్య కేసును చేధించడానికి జరిగిన ఇన్విస్టిగేషన్‌లో అతనికి ఊహించని నిజాలు తెలుస్తాయి. వారిని పట్టుకోవడం కోసం అర్జున్ సర్కార్ కూడా అదే తరహా హత్యలు చేస్తుంటాడు. అయితే ఈ క్రూరమైన మర్డర్స్ వెనుక ఉన్న మిస్టరీని ఛేదించేదుకు అతనికి సహాయకురాలుగా మృదుల ( శ్రీ నిధి శెట్టి) ఉంటుంది. అయితే ఈ కేస్‌ను ఛేదించడానికి అర్జున్ సర్కార్ ఏం చేశాడు? ఈ హత్యల వెనుక దాగి ఉన్న రహస్యలేమిటి? అర్జున్ సర్కార్ కూడా హత్యలు ఎందుకు చేయాల్సి వచ్చింది? అనేది మిగతా కథ.

**విశ్లేషణ:** 'హిట్' ఫ్రాంఛైజీలో వచ్చిన తొలి రెండు సినిమాలు విజయం సాధించడంతో హిట్-3 పేరిట అందులో భాగంగానే ఈ కథను రెడీ చేసుకున్నాడు శైలేష్ కొలను. అయితే ఈ కథలో నాని హీరోయిజాన్ని ఎలివేట్ చేయడం, అతనికి మాస్ ఇమేజ్‌ను ఆపాదించే క్రమంలో ఈ కథలో మితిమీరిన హింసను, ఓ డార్క్ వరల్డ్‌ను సృష్టించాడు దర్శకుడు. అయితే ఇక్కడే దర్శకుడు కథను విస్మరించి, కేవలం హీరోయిజం కోసం సన్నివేశాలు రాసుకున్నాడు. నాని లాంటి సాఫ్ట్ ఇమేజ్ ఉన్న హీరో సినిమాలో ఇలాంటి ఓ కోణాన్ని పరిచయం చేయాలనుకోవడం ఈ చిత్రానికి పెద్ద మైనస్. అంతేకాదు ఎవరూ చూడలేనంత, భరించలేనంత హింసాత్మక సన్నివేశాలను ఈ చిత్రం కోసం దర్శకుడు చిత్రీకరించడం అందరినీ విస్మయానికి గురిచేసింది. సమాజంలో కొంత మంది నేరస్థులకు కొత్త ఐడియాలను, చంపండంలో సలహాలను ఇచ్చే విధంగా ఈ సినిమాలో సన్నివేశాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ చిత్రంలో సన్నివేశాలు ఖచ్చితంగా సమాజంలో హింసాత్మక ధోరణి పెంచే విధంగానే ఉన్నాయి. రక్తం ఏరులై పారిన ఈ చిత్రంలోని సన్నివేశాలు, సున్నిత మనస్కులు, చిన్న పిల్లలు, ఫ్యామిలీ ఆడియన్స్‌కు మింగుడు పడవు. అసలు దర్శకుడు ఏ వర్గం ప్రేక్షకులను టార్గెట్ చేసి ఇలాంటి సన్నివేశాలు రాశాడనే ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. సినిమా చూస్తున్నంత సేపు ఈ సినిమాను ప్రేరణగా తీసుకుని, సమాజంలో ఇలాంటి హత్యలు జరిగితే పరిస్థితి ఏమిటి అనే భయం కూడా కలుగుతుంది. కేవలం హీరోయిజం ఎలివేట్ చేయడానికి సరైన కథ, ఎమోషన్ లేకుండా చిత్రీకరించిన ఈ సినిమా ప్రథమార్థం చాలా స్లోగా కొనసాగుతుంది. సినిమాలో ఊహించని ట్విస్టులు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఏమీ లేకపోవడంతో ద్వితీయార్థంపై పెద్దగా ఆసక్తి కలగదు. ఇక సెకండాఫ్‌లో నరకడం, రక్తం ఏరులై పారటం మినహా సినిమాలో చెప్పుకోదగ్గ అంశమేమీ లేదు.హాలీవుడ్ తరహా సినిమాలో ఉండే ఓ గేమ్‌ను పోలీన ఓ వికృతమైన గేమ్‌ను నడపడంతోనే ద్వితీయార్థం మొత్తం ఉంటుంది. ఇక ఈ గేమ్ కోసం సృష్టించిన రక్తపాతం అంతా ఇంతా కాదు. బ్లడ్‌తో హీరో తడిసి ముద్దైపోతాడు. ఇలాంటి సన్నివేశాలు చూడటానికి ఇష్టపడని వారిని సెకండాఫ్ ఎంతో విసుగు పుట్టిస్తుంది.



ఇక హీరోయిన్, హీరోకు మధ్య ఉండే పాటలు, కొన్ని సన్నివేశాలు సినిమాను మరింత నత్తనడకన సాగేవిధంగా చేశాయి. కథలో ఎలాంటి ఎమోషన్ లేకుండా, లాజిక్స్ లేకుండా కేవలం హీరోయిజాన్ని దృష్టిలో పెట్టుకుని సినిమాను తెరకెక్కించాలని చూసిన దర్శకుడి ఆలోచన 'హిట్-3' రూపంలో విఫలమైంది. ఈ సినిమాలో ఒక సన్నివేశంలో విలన్ నానితో 'క్లాస్‌గా ఉన్నావు' అంటాడు. దానికి నాని ' ఇన్నాళ్లు అందరూ అదే అనుకొని మోసపోయారు. ఇక నా వర్జినల్ చూపిస్తా' అంటాడు. అంటే నానికి స్వతహాగా మాస్‌హీరోగా నటించడం అంటే ఎంత ఇష్టమో అర్థమవుతోంది.

**నటీనటుల పనితీరు:** అర్జున్ సర్కార్‌గా నాని నటన ప్రశంసించే స్థాయిలో ఉన్న ఈ తరహా సినిమాలు, ఇలాంటి పాత్రలు నాని ఇమేజ్‌కు సరిపోవు. అర్జున్ సర్కార్ పాత్రకు నాని న్యాయం చేసిన ప్రేక్షకులు నానిని ఈ తరహా పాత్రలో ఊహించుకోవడం, ఆదరించడం కష్టమే. శ్రీ నిధి శెట్టి పాత్ర ఫర్వాలేదు. ఫానుదత్ కెమెరా పనితనం సినిమాకు వన్నెతెచ్చింది. కొన్ని సన్నివేశాల్లో కెమెరా వర్క్ ఎలివేట్ అయ్యింది. మిక్కి జే.మేయర్ నేపథ్య సంగీతం ఓకే ఓకే..గా ఉంది. దర్శకుడు శైలేష్ కొలను కథను మరింత బలంగా రాసుకుని, సినిమాలో హింస, రక్తపాతంను తగ్గిస్తే నాని సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఆకట్టుకునేది. అయితే మొదట్నుంచీ చిత్ర కథానాయకుడు నాని చెబుతున్నట్టుగానే ఈ చిత్రాన్ని చిన్న పిల్లలు, సున్నిత మనస్కులు చూడకపోవడమే మంచింది. మితిమీరిన హింస, రక్తపాతంతో కూడిన ఈ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ కూడా సందేహమే. అయితే నాని తన ఇమేజ్‌కు భిన్నంగా చేసిన ప్రతిసారి పూర్తిస్థాయిలో సక్సెస్ కాలేదు. ఇక శృతిమించిన హింస, కొరవడిన భావోద్వేగాలు, విసుగు పుట్టించే కథ, కథనాలతో ఉన్న ఈ సినిమాకు కూడా ప్రేక్షకుల ఆదరణ కష్టమే. కథానాయకుడు నాని సినిమాలకు బిగ్గెస్ట్ ప్లస్ అయిన కుటుంబ ప్రేక్షకులు నచ్చే అంశాలు కూడా ఈ సినిమాలో లేకపోడం బిగ్గెస్ట్ మైనస్. ఓవరాల్‌గా మూడో సారి హిట్-3 పట్టు తప్పింది.

## ఫాలోవర్స్ తగ్గారని సూసైడ్..

### - ఇలాంటి రోజు వస్తుందని ముందే భయపడ్డానన్న తాప్సీ



ఇటీవలి కాలంలో చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు సోషల్ మీడియాని తెగ వాడేస్తున్నారు. సోషల్ మీడియా కొంతమందిని ఒకేసారి పైకి లేపుతుంది. అలానే మరికొందరిని ప్రమాదంలోకి నెట్టేస్తుంది. కొందరు సినీ సెలబ్రిటీలు సోషల్ మీడియా వలన ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. అయితే తాజాగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మిషా అగర్వాల్ ఫాలోవర్స్ తగ్గారని సూసైడ్ చేసుకుంది. ఇప్పుడు ఈ విషయం హాట్ టాపిక్ అయింది. తన 25వ బర్త్ డేకు 2 రోజుల ముందు అంటే ఏప్రిల్ 24న సూసైడ్ చేసుకున్నారు. చిన్న వయసులోనే ఆమె అలాంటి దారుణానికి ఒడిగట్టడం అందరిని ఆందోళనకు గురి చేసింది. మిషా అగర్వాల్ ఆత్మహత్య గురించి స్పందించిన వారి కుటుంబ సభ్యులు.. తన ఫాలోవర్స్ తగ్గారనే సూసైడ్ చేసుకున్నారని చెప్పుకొచ్చింది. మిషా తన ఇన్ స్టా ఫాలోవర్లే ప్రపంచం అనుకుంది.. 10 లక్షల మంది ఫాలోవర్స్‌ను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. అయితే, ఆమె అనుకున్న దాని కంటే ఫాలోవర్స్ తగ్గుతూ రావడంతో ఏకంగా డిప్రెషన్‌లోకి వెళ్లి సూసైడ్ చేసుకుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇన్‌స్టా ఫాలోవర్స్ డ్రాప్ అవుతుంటే, నా కెరీర్ ముగిసినట్టే అని తరచూ బాధపడేది. ఏమి కాదని మేము ఓదార్చేవాళ్లం. ఎల్‌ఎల్‌బీ కంప్లీట్ చేసి పీసీఎస్‌జేకు ప్రిపేర్ అవుతున్నావ్ కదా, త్వరలోనే జడ్జివి అవుతావు అని ధైర్యం చెప్పేవాళ్లం. కాని ఇన్‌స్టాగ్రామ్ కోసం ప్రాణాలు తీసుకునే వరకూ వెళ్తుందని మేం అనుకోలేదు అంటూ మిషా అగర్వాల్ కుటుంబ సభ్యులు అన్నారు. అయితే దీనిపై తాప్సీ స్పందిస్తూ.. ఇలాంటి రోజు వస్తుందని నేను ముందే భయపడ్డాను. ప్రతీ ఒక్కరికీ సోషల్ మీడియాపై ఉన్న క్రేజ్ చూసి ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడో భయపడ్డా. మన లైఫ్‌ను మనం ప్రేమించడం కన్నా ఫాలోవర్స్ సంఖ్యకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. చుట్టూ ఉన్న వారు చూపించే నిజమైన లవ్ కంటే ఆన్ లైన్ ప్రేమకే ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్నామని భయపడ్డా. అలాగే మనం కష్టపడి ఎన్నో ఏళ్ల పాటు చదువుకున్న డిగ్రీలను లైక్స్, కామెంట్స్ అధిగమిస్తాయని ఎప్పుడో ఊహించాను. నిజంగా ఈ ఘటన నా గుండె బద్దలయ్యేలా చేసింది. నిజంగా బాధాకరం అంటూ పోస్ట్ పెట్టింది తాప్సీ.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది

### - కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!' అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు 'శివయ్యా..' అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్' ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు 'శివయ్యా' అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో 'మంచు కురిసిపోతుందని' అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హర్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము.



## జాన్వీ కపూర్ సీరియస్

ఈ మధ్య మద్యం మత్తులో ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. పురుషులతో పాటు మహిళలు కూడా మద్యం సేవించి వాహనాలని నడుపుతూ పలువురి మరణానికి కారణం అవుతున్నారు. తాజాగా జైపూర్‌లో ఒక మహిళ మద్యం మత్తులో కారు నడిపి బాలిక ప్రాణాలను బలితీసుకుంది. తప్పతాగి ఆమె కారు డ్రైవ్ చేస్తూ బైక్‌ని ఢీకొట్టడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న ఓ చిన్నారి మృతి చెందింది. అయితే ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు ఆ మహిళని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో మహిళ పోలీసులని వదిలేయమంటూ రిక్వెస్ట్ చేయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఈ ప్రమాదం జాన్వీ కపూర్ దృష్టికి వెళ్లగా, ఆమె సోషల్ మీడియా వేదికగా కాస్త ఘాటుగానే స్పందించారు. ఇంత నిర్లక్ష్యపు ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా? %-%మద్యం తాగి వాహనం నడపడం వల్ల చుట్టూ ఉన్న వారి ప్రాణాలకి ఎంత ముప్పు అనేది ఆలోచిస్తున్నారా? ఈ యాక్సిడెంట్ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇటీవల మద్యం కారణంగా జరిగే ప్రమాదాలతో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. చట్టాలను మనం ఎందుకు గౌరవించడం లేదు? కనీస అవగాహన లేకుండా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నాం. ఈ తీరు మారాలి అంటూ జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా తన ఆవేదన తెలియజేసింది. ఇక జాన్వీ విషయానికి వస్తే.. బాలీవుడ్‌కి డెబ్యూ ఇచ్చిన ఈ భామ ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటించి గ్రాండ్ గా టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ముద్దుగుమ్మకు ఘనంగానే స్వాగతం పలికారు. తొలి చిత్రంతోనే జాన్వీకపూర్ సౌత్ ఆడియన్స్ ని ఎంతగానో అలరించింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కంటే టాలీవుడ్ లోనే ఎక్కువ చిత్రాలలో నటిస్తుంది జాన్వీ. రామ్ చరణ్ సరసన పెద్ది అనే చిత్రంలో ఈ భామ నటిస్తుండగా, ఈ చిత్రం హిట్ అయితే జాన్వీ జోరుకి అడ్డుకట్ట వేయలేము.



### నౌవారీ చీరకట్టులో... అచ్చమైన మరాఠీ వనితలా అలియా భట్

ప్రముఖ బాలీవుడ్ నటి అలియా భట్ మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌తో వార్తల్లో నిలిచారు. తన సింపుల్, సంప్రదాయ వస్త్రధారణతో ఎప్పుడూ అభిమానులను ఆకట్టుకునే ఆమె, తాజాగా ముంబైలో జరిగిన వేవ్స్ సమ్మిట్ 2025 (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) వేడుకలో మహారాష్ట్ర సంప్రదాయ నౌవారీ చీరకట్టులో మెరిసిపోయారు. ఈ ప్రత్యేకమైన లుక్‌తో ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. మే 1వ తేదీన ముంబైలోని ప్రతిష్టాత్మక జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అలియా భట్, మహారాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే తొమ్మిది గజాల నౌవారీ చీరను ఎంచుకున్నారు. పీచ్, నారింజ రంగుల కలయికతో, గులాబీ రంగు అంచు, అందమైన పూల డిజైన్‌తో ఉన్న ఈ చీరలో ఆమె ఎంతో హుందాగా, సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా, తనదైన మినిమలిస్టిక్ స్టైల్‌లో అలియా కనిపించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను ఆమె తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. "నౌ" అంటే తొమ్మిది అని అర్థం. తొమ్మిది గజాల పొడవుతో విలక్షణంగా కట్టుకునే ఈ నౌవారీ చీర మహారాష్ట్ర సంప్రదాయంలో భాగం. అలియా భట్ ఈ సంప్రదాయ వస్త్రధారణలో కనిపించడం ద్వారా అక్కడి సంస్కృతి పట్ల తన గౌరవాన్ని చాటుకున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా పాశ్చాత్య, ఆధునిక దుస్తులతో పాటు సంప్రదాయ వస్త్రధారణలోనూ అలియా తనదైన ముద్ర వేస్తుంటారు. బాలీవుడ్‌లో అత్యంత ప్రతిభావంతులైన నటీమణుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అలియా భట్, 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' చిత్రంతో కెరీర్ ప్రారంభించి అగ్ర కథానాయికగా ఎదిగారు. విభిన్నమైన పాత్రలు పోషిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

## హక్కుల సాధనలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కృషి అద్వితీయం



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆథితిగా హజరైన వైద్యాధికారి డాక్టర్. రాజు యూనియన్ జండాను ఆరిష్కరించి మేడే శుభాకాంక్షలు తెలంపుచు ఉద్యోగుల హక్కుల సాధనలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి అద్వీతయమని అభివర్ణించారు. అనంతరం యూనియన్ సభ్యులు, సరస్వతి, పద్మ, రహీం తదితరులు మాట్లాడుతు యూనియన్ అవశ్యకత, కార్మిక హక్కుల సాదనలో యూనియన్ పాత్ర వంటి అంశాలను విరరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గోని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కార్మిక ఐక్యతా, హక్కుల సాధన ఉద్యమాలకు స్ఫూర్తి మేడే

### రవికుమార్ సంతోజు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా రాష్ట్ర కఅషయ శిక్షణా కేంద్రం ఆవరణలో సీనియర్ కామ్రేడ్ శాంత్ కుమార్ యూనియన్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, యస్ టి.డి సి – డి.టి.సి (రాష్ట్ర క్షయ ప్రధర్శన మరియు శిక్షణ కేంద్రం) బ్రాంచి అధ్యక్షులు రవికుమార్ సంతోజు మాట్లాడుతు పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం శ్రమ దోపిడి సర్వసాధారణమని, ప్రపంచీకరణ వలన వందల సంవత్సరాల క్రితం సాధించుకున్న కనీస హక్కులు సైతం నేడు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాధం, పెట్టుబడిదారీ వ్యవస్థ, బహుళజాతి కంపెనీల వంటి పీడిత వర్గాల శ్రామిక దోపిడి, కార్మిక చట్టాల ఉల్లంగణకు సంఘటితమవుచున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మిక వర్గం ఈ శక్తుల అరాచకాలను ప్రతిఘటించేందుకు రెట్టించిన ఉత్సాహంతో పోరాడేందుకు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. సీనియర్ కామ్రేడ్ శాంత్ కుమార్ మాట్లాడుతు ఉద్యోగులు సమస్యల పరిష్కారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హక్కుల సాధనలో భాగంగా పోరాటాలకు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబుబ్ అలీ, ఫారుక్, నసీర్, యాసీన్, ఖాధర్, హమీద్, ఎస్.సుధాకర్, అలీం, ఏ.సుధాకర్, రవి, ప్రదీప్, హరిక, రాధిక, అనురాధ, స్వప్న, జ్యోతి, కల్పన, బాల్ రాజ్, వాజీద్, గంగాధర్, జ్ఞానేశ్వరి, అక్బరీబేగం, రాణిబాయి తదితరలు పాల్గోన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం శుభపరిణామం

**- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు**

**- పొలాస నరేందర్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తెలిపారు. కొనసాగుతున్న బీసీల పోరాటానికి ఇది ఒక చారిత్రాత్మక విజయం అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో చేపట్టనున్న కులగణన చట్టబద్ధంగా, పారదర్శకంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా, పటిష్టంగా జరగాలని కోరారు. రీ–సర్వేలకు అవకాశమివ్వకుండా, విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా ఈ సర్వేను నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగా అయినా కులగణనపై నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు నరేందర్ పేర్కొన్నారు. కులగణన ఆధారంగా బీసీల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలు,చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించి, వాటి అమలులో తక్షణ చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## 139 ఏళ్ళు గడిచినా కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదు

**- నేషనల్ పే స్కేల్ అమలు కావడం లేదు**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**

**- వేములవాడ లో ఘనంగా 139వ మే డే వేడుకలు**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ కార్యాచరణలు చేపట్టారు. పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు జెండా ఆవిష్కరించారు.తరువాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి, అలాగే లేబర్ అడ్డా వద్ద కూడా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ, “139 సంవత్సరాలు గడుస్తున్నా కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదని, 8 గంటల పని విధానం అమలవుతుండడం లేదని, కనీస వేతనాలు నేషనల్ పే స్కేల్ ప్రకారం అమలు కావడం లేదని” ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల పేరుతో ప్రజాస్వామ్యంలోనే కార్మికులపై దోపిడీ జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కార్మిక కోడ్‌లుగా మార్చిన చర్యను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి గాజుల పోశెట్టి,రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, ఎల్ల దేవరాజు, మున్సిపల్ నాయకులు పందుల మల్లేశం, నర్సయ్య, కె.వి. అనసూయ, పెంట గట్టవ్వ, భూమవ్వ, వాల్మీకి ఊర్మిల,సైకిల్ పుష్పలత,పెంట రాజవ్వ, నరేష్, బిగుళ్ల మల్లేశం, సుంకపాక పర్శరాం, కోరేపు క్రాంతి, కోరేపు శ్రీను, కల్లెపల్లి నర్సయ్య, పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయానికి బీజేపీ శ్రేణుల హర్షం

**- ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**

**- భాజపా అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్ గౌడ్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కామన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో, కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేయనున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, ఎరుగోక్కుల రమేష్, కార్యదర్శి కొలనూరి సంజీవ్ రెడ్డి, నాయకులు ముడికే రాములు, ముదం శ్రీనివాస్, పోచంపల్లి శ్రీకాంత్, బొల్లు తిరుపతి, గుగ్గుళ్ల చిన్న, రాగుల రామకృష్ణ, పేరంగిణి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనతో వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు,అభివృద్ధి అవకాశాలు

**- భాజపా పట్టణాధ్యక్షులు : డాక్టర్ రాపెల్లి శ్రీధర్**

**- వేములవాడలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**

**- బీజేపీ శ్రేణుల సంబరాలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కుల గణన కీలకం కానుందని పేర్కొంటూ, బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో కుల గణనకు ఆమోదం లభించిన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరిపారు.వేములవాడ పట్టణంలో బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ,పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముందు డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. “ఇది సామాజిక న్యాయం దిశగా కీలక అడుగు,” అంటూ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మరింత మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించవచ్చని అభిప్రాయపడ్డారు. “దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికీ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని మోదీ దృక్పథానికి ఇది నిదర్శనం,” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేగుల మల్లిఖార్జున్,గుడిసె మనోజ్, అన్నం నర్సయ్య,మహంకాళి శ్రీను,గంటి కనకయ్య,బిల్ల కృష్ణహరి,జవ్వాజి శేఖర్, నామాల శేఖర్,కోరేపు నరేష్, రేగుల శ్రీకాంత్,గడ్డమిది శ్రీనివాస్,మెరుగు లక్ష్మణ్, వివేక్ రెడ్డి,నేరెళ్ల సాయి,మంత్రి రమేష్,పొత్తూరి వెంకటేశ్ రఘుపతి,హరీష్ గౌడ్, యశ్వంత్,బుర్ర మనీష్, తడుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా కార్మికులకు బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీధర్ శుభాకాంక్షలు




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో గురువారం జరిగిన మే డే కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పాల్గొని,ఆయన మాట్లాడుతూ, కార్మిక విజయాలకు ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా మే 1న జరుపుకునే కార్మిక దినోత్సవం (మే డే)ను గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు గుర్రం అశోక్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మే డే వేడుకలు నిర్వహించడాన్ని ఆయన హర్షణీయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుల గణనకు కేంద్ర కేబినెట్ ఆమోదంపై పట్టణ కాంగ్రెస్ నేతల ఆనందం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కేంద్ర కేబినెట్ కుల గణనకు ఆమోదం తెలిపిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి కోయల్కార్ మస్తాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ వస్తాదు కృష్ణ, నాయకులు రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు : ఏనుగుల కనుకయ్య డిమాండ్**

**- విలాసాగర్‌లో ఘనంగా మేడే వేడుకలు**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమానికి కేంద్రంలో గతంలో అమలులో ఉన్న నాలుగు ముఖ్యమైన చట్టాలను కేంద్ర భాజపా ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కార్మికుల హక్కులను హరించే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని స్పష్టంచేశారు. అనంతరం జిల్లాలోని అన్ని రంగాల కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఏ, బి బ్లాక్ అద్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం పిసిసి పిలుపుమేరకు ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా పోస్టులకు ఆశావహుల నుండి నియోజకవర్గ అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. దరఖాస్తుల వడపోత అనంతరం అర్హులైన వారిని పార్టీ పట్ల సిన్సియార్టీని సీనియార్టీని పరిగణలోకి తీసుకొని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ పథకాల అమలులోను కూకట్పల్లి నియోజకవర్గం నెంబర్ వన్ గా ఉంటుందని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా దీటుగా ఎదుర్కొందామని విజయం సాధిస్తామని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ మాట్లాడుతూ నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి పట్ల కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఒక్క ఫోన్ కాల్ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, , ఎన్ ఎస్ యు ఐ నాయకులు మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నతల్లిపై కర్కశం

**- తల్లిని అడవిలోకి తీసుకెళ్లి నగలు లాక్కుని వెళ్లిపోయిన వైనం**

**- రెండు రోజుల పాటు అడవిలో వృద్ధురాలు అగచాట్లు**

**- స్థానికుల సమాచారంతో వృద్ధురాలిని రక్షించిన అధికారులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రేమ స్వచ్ఛమైనది, నిస్వార్థమైనది అంటారు. ముఖ్యంగా తల్లి ప్రేమకు సాటి ఉండదు. తన పిల్లల కోసం ప్రాణమైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉండే తల్లి వారి ఎదుగుదలను చూసి మురిసిపోతుంది. కానీ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎవరైతే తమను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేశారో వారే ఒకానొక సమయంలో భారం అనుకుంటే ఆ తల్లి మనోవేదన వర్ణనాతీతం. కన్నబిడ్డలే కంటనీరు పెట్టిస్తే ఆ బాధను తట్టుకోవడం ఎవరికైనా కష్టమే. అలాంటి ఒక హృదయ విదారక సంఘటన జగిత్యాలలో చోటు చేసుకుంది. కన్న కూతురే కర్కశంగా మారి తన తల్లిని అడవిలో వదిలేసింది. అంతే కాకుండా ఆమె మెడలోని ఆభరణాలు కాజేసింది. జగిత్యాల శివారు అడవిలో ఒంటరిగా దిక్కులేనిదానిలా రెండు రోజులుగా తిండి తిప్పలు లేకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన ఆ తల్లిని చూస్తుంటే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఇస్లాంపుర వీధిలో ఉండే బుధవ్వకు ఈశ్వరి అనే కూతురు ఉంది. చిన్నప్పటి నుంచి అల్లారుముద్దుగా పెంచి కంటికి రెప్పలా కాపాడుకున్న తల్లి ఇప్పుడు ఆమెకు భారం అయింది. కన్నబిడ్డల కోసం తన కడుపు నింపుకోకుండా ఎన్నోసార్లు పస్తులుండి, వారి ఆకలి తీర్చిన ఆ మాతృమూర్తికి చివరికి ఎదురైన గతి ఇది. తన పిల్లలను ఎప్పుడూ భారంగా భావించని ఆ తల్లి ఆమెకు మాత్రం భారంగా కనిపించింది. కన్న కూతురే కంస నాగులా మారింది. రెండు రోజుల క్రితం ఆ తల్లిని బలవంతంగా అడవిలోకి తీసుకెళ్లి, మెడలో ఉన్న బంగారు ఆభరణాలను లాక్కొని, కనికరం లేకుండా వదిలి వెళ్ళిపోయింది. తన బిడ్డను నమ్మి ఆమె వెంట వెళితే చివరికి ఆమెకు దక్కిన బహుమానం నిస్సహాయంగా అడవిలో ఒంటరిగా ఉండటం. ఆమె తిండిలేక, నీళ్లులేక అల్లాడుతూ తన పిల్లల కోసం తపించిన కళ్లు నిస్సత్తువతో మూసుకుపోయాయి. చీకటి అలుముకున్న అడవిలో భయం ఆమెను చుట్టుముట్టింది. తన ఒడిలో పెరిగిన కూతురు ఇంతటి దారుణానికి ఒడిగడుతుందని కలలో కూడా ఊహించి ఉండదు. కన్నపేగు తెంచుకున్న ఆ బిడ్డకు తల్లి ప్రేమ, అనురాగం ఏమీ గుర్తుకు రాలేదా? కేవలం మెడలోని బంగారు ఆభరణాల కోసం ఇంతటి ఘోరానికి పాల్పడటానికి ఆమె మనసు ఎలా ఒప్పింది? ఆ కూతురు ఎంతటి కఠినాత్మురాలో ఈ సంఘటన తెలియజేస్తుంది. కొందరు యువకులు అడవిలో ఒంటరిగా తిరుగుతున్న ఆ వృద్ధురాలిని చూసి చలించిపోయారు. వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించడంతో పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కానీ ఆమె మనసుకు తగిలిన గాయం ఎప్పటికీ మానదు కదా, తల్లిదండ్రులు మనకు ఈ లోకంలో కనిపించే దైవ స్వరూపం. వారు మనల్ని కని, పెంచి, ప్రయోజకులను చేయడానికి తమ జీవితాలను అర్పించారు. తమ కడుపు మాడ్చుకుని మన ఆకలి తీర్చారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి మనల్ని నవ్వించారు. అలాంటి తల్లిదండ్రులను చివరి దశలో నిర్లక్ష్యం చేయడం, వారిని బాధపెట్టడం అత్యంత పాపమైన చర్య. ఈ సంఘటనలో కూతురు చేసిన పని క్షమించరానిది. కేవలం స్వార్థం కోసం, డబ్బు కోసం కన్నతల్లిని అడవిలో వదిలివేయడం మానవత్వానికే కళంకం. ఇలాంటి వారిని చట్టపరంగా శిక్షించడమే కాకుండా, సమాజం కూడా వారిని బహిష్కరించాలని ఈ విషయం తెలిసిన చుట్టుపక్కల వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలి. వారిని గౌరవించాలి.. వారి అవసరాలను తీర్చాలి. వారి వృద్ధాప్యంలో వారికి అండగా నిలబడాలి. అదే మన సంస్కృతి మనకు నేర్పిన గొప్ప పాఠం. తల్లిదండ్రుల సేవ కంటే గొప్ప పుణ్యం ఏదీ ఉండదు. వారి కన్నీళ్లకు కారణమైన వారికి ఎప్పటికీ శాంతి కలగదు. ఈశ్వరిలాంటి కూతుర్లు సమాజానికి ఒక మాయని మచ్చగా చెప్పుకోవచ్చు.

## అధికారుల కనుసన్నల్లో అక్రమ భూకబ్జాల

# లంచాలే లక్ష్యంగా అధికారుల డ్యూటీ

**- అవినీతి అధికారులపై చర్యలు మరిచిన ప్రభుత్వం - పాలకుల నిర్లక్ష్యమే అవినీతికి మూలం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భూకబ్జాకోరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రీయ వానరసేన సభ్యులు ధ్వజమెత్తారు. ప్రభుత్వ అలసత్వం, అధికారుల అవినీతి దాహానికి రాష్ట్రంలో ఇప్పటికే వందల ఎకరాల దేవాలయ భూములు అన్యాక్రాంతమైనయని తెలిపారు. దీనిలో భాగంగా పాతబస్తీలో గల పంచలింగాల ఆలయానికి సంబందించిన భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినను ఎలాంటి చర్యలు లేవని, దీనిపై గత ఆరు నెలలుగా రాష్ట్రీయ వానరసేన సంస్థ సభ్యులు పలుమార్లు పిర్యాదు చేయగా స్పందించిన సంబందిత అధికారులు దేవాలయం వద్దకు చేరుకొని క్షేత్రస్థాయిలో కబ్జాకు గురైన భూమిపై విచారణ జరిపి దేవాలయ భూములకు కబ్జాదారుల కభంద హస్తాల నుండి విముక్తి కల్పించాల్సింది పోయి దేవాలయ ప్రాంగణంలో కబ్జాదారులతో చర్చలు జరపడం అనుమానాలకు తావిస్తుంది. ఇదిలాఉండగా కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులు దేవాలయ సంప్రదాయాలను సైతం తుంగలో తొక్కి దేవాలయ ప్రాంగణంలో చెప్పులు వేసుకొని అధికారులతో చర్చలు జరపడం చర్చనీయాంశంగా మారింది.

ఇక అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కబ్జాలకు పాల్పడిన వారితో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చలు జరపడంలో ఆంతర్యం ఏమిటని రాష్ట్రీయ వానరసేన సంస్థ సభ్యులు ప్రశ్నిస్తు, అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# టైమ్ లేదు, గోడ కట్టనని చెప్పినా వినలేదు

## - సింహాచలం ఘటనపై నోరు విప్పిన కాంట్రాక్టర్



అమరావతి (ప్రశ్న న్యూస్) సింహాచలం ఆలయంలో చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. చందనోత్సవం సందర్భంగా సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకుందామని వచ్చిన భక్తులు, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అప్పన్న నిజరూప దర్శనం రోజున తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర వేదనను మిగిల్చింది. రాష్ట్రం మొత్తాన్ని షాక్‌కు గురిచేసింది. సింహాచలం ప్రమాద ఘటనపై ప్రభుత్వం కూడా విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ ప్రమాదానికి కారణాలు ఏమిటనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ముందు కాంట్రాక్టర్ లక్ష్మణరావు షాకింగ్ విషయాలు వెల్లడించారు. కమిటీ క్షేత్ర స్థాయి విచారణలో లక్ష్మణరావు షాకింగ్ విషయాలు చెప్పారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

సింహాచలం దేవస్థానాన్ని కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రసాద్ కింద అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించారు. 2023లో టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. అనంతరావు అండ్ కో కంపెనీ పేరు మీద కాంట్రాక్టర్ లక్ష్మణరావు రూ.54.04 కోట్ల అంచనాతో సింహాచలం ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే లక్ష్మణరావు కాంట్రాక్టర్‌గా నిర్మించిన గోడ కూలి ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయారు. అయితే చందనోత్సవానికి సమయం చాలా తక్కువగా ఉందని.. తాను గోడ కట్టనని చెప్పానని కాంట్రాక్టర్ లక్ష్మణరావు చెప్తున్నారు. అయినా కూడా అధికారులు బలవంతంగా ఆ గోడను కట్టించారని విచారణ కమిటీ సభ్యులకు తెలియజేశారు.

సింహాచలం దేవస్థానం, పర్యాటక శాఖ అధికారులు బలవంతంగా గోడ కట్టించారని కాంట్రాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. 6 రోజుల వ్యవధిలో గోడ కట్టడం సాధ్యం కాదని ముందే చెప్పానని, అధికారుల బలవంతంతో చందనోత్సవానికి కేవలం నాలుగు రోజుల ముందే గోడ పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. తాత్కాలిక గోడ అని చెప్పడంతోనే గోడ పనులు చేపట్టినట్లు కాంట్రాక్టర్ కమిటీ అధికారుల ముందు తన వాదన వినిపించారు. మరోవైపు గోడ కట్టే సమయంలో ఇంజినీర్ లేరని కాంట్రాక్టర్ చెప్పగా, ఇంజినీర్ అక్కడే ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో విచారణ కమిటీ అధికారులు అయోమయంలో పడినట్లు తెలిసింది.

మరోవైపు సింహాచలం చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ కౌంటర్ క్యూలైన్ వద్ద ఉన్న గోడ కూలిపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున 2-3 గంటల ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు చనిపోయారు. మృతుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా ఉన్నారు. అయితే ఈ గోడను నాసిరకంగా నిర్మించడం వలనే ప్రమాదం జరిగిందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సింహాచలం ప్రమాద ఘటనపై విచారణకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. మూడు రోజుల్లోగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

## వై వి సుబ్బారెడ్డిని కలిసిన

# దర్గా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని వైయస్సార్ సిపి పార్టీ సీనియర్ నాయకుడు టిటిడి మాజీ అడ్వైజర్ దర్గా సుఖేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డిని శాలువతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వమే అని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలం చెందారని దర్గా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## బిఎంఈయూ యూనియన్

## కొత్త అధ్యక్షునిగా కాశపాక ప్రకాష్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి లోని బిఎంఈయూ యూనియన్ కొత్త అధ్యక్షునిగా కాశపాక ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో ఉద్యోగుల సాధక బాధలను తీర్చడానికి కృషి చేస్తానని అదేవిధంగా ఉద్యోగులు తన వంతు కృషిగా ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచే విధంగా కృషి చేయాలని జిహెచ్ఎంసి పై ప్రజలకు చాలా నమ్మకం ఉందని ఉద్యోగులు ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తానన్నారు అదేవిధంగా చాలామంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్రఫ్ అలీ, శ్రీధర్, మోహన్ దాస్, సత్యరాజ్, యాదగిరి, గోపాలకృష, నర్సింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అటారీ-వాఘా సరిహద్దు పూర్తిగా మూసివేత




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అట్టారీ-వాఘా సరిహద్దును తాజాగా పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు ఈ బోర్డర్ గుండా జనం రెండు దేశాలకు ప్రయాణించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో దాయాది దేశంపై కఠిన ఆంక్షలకు దిగిన భారత్ మన దగ్గర ఉన్న పాకిస్థానీలను వారి దేశానికి వెళ్లగొట్టింది. ఇందు కోసం వివిధ వీసాదారులకు విధించిన గడువు ఏప్రిల్ 30తో ముగిసింది. ఈ క్రమంలోనే అట్టారీ-వాఘా సరిహద్దును తాజాగా పూర్తిగా క్లోజ్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అట్టారీ-వాఘా సరిహద్దు ప్రస్తుతం పూర్తిగా మూసివేశారు. ఇరుదేశాల ప్రజలు రాకపోకలు సాగించే వీలులేదు అని సంబంధిత అధికారులు తెలిపారు. భారత్‌లో ఉన్న 125 మంది పాక్ పౌరులు బుధవారం స్వదేశానికి వెళ్లిపోయారు. దీంతో గడిచిన ఏడు రోజుల్లో భారత్‌ను వీడిన పాకిస్థానీల సంఖ్య 911కు చేరినట్లు తెలుస్తోంది. మరోవైపు పాక్‌లో ఉన్న 15 మంది ఇండియన్స్ బుధవారం సరిహద్దు దాటి స్వదేశానికి చేరుకున్నట్లు సమాచారం. ఇక, ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో పాశవిక దాడి తర్వాత పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. భారత్‌ను వీడి వెళ్లే 12 కేటగిరీల వీసాలు కలిగి ఉన్న ప్రజలకు డెడ్‌లైన్‌ను ఏప్రిల్ 27 వరకు పెట్టారు. అలాగే మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు.

## గుస్ కే మారింగే అన్నారు.. ఏమైంది?

**- కేంద్రానికి ఒవైసీ కీలక సూచన**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయటం కాదని, శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దాడులకు ప్రతిదాడులు చేయడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా భారత్ అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) విషయంలో ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను ఇస్లామాబాద్ ఖాళీ చేయిస్తోందన్న వార్తల నేపథ్యంలో ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్ ఖాళీ చేస్తే, మనం వెళ్లి అక్కడ కూర్చోవాలి. అక్కడే ఉండిపోవాలి. ఈసారి చర్యలు తీసుకుంటే, ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ వేయాలి. అంతటితో ముగించాలి" అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కేవలం దాడులు చేసి వెనక్కి రావడం కాదని, పీవోకేలో స్థిరంగా ఉండాలని ఒవైసీ అభిప్రాయపడ్డారు. పీవోకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంట్ తీర్మానం చేసిందని ఒవైసీ గుర్తు చేశారు. "బీజేపీ నేతలు 'ఘర్ మే ఘుస్ కే మారేంగే' (ఇంట్లోకి చొరబడి కొడతాం) అంటారు. నేను 'ఘర్ మే ఘుస్ కే బైఠ్ జావో' (ఇంట్లోకి చొరబడి కూర్చోండి) అంటున్నాను. ఈ ఉగ్రవాదానికి ఇక ముగింపు పలకాలి" అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లతో పాటు ముంబై 26/11, పుల్వామా, ఉరి, పఠాన్‌కోట్, రియాసీ దాడులను ప్రస్తావిస్తూ, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని ఇక ఆపాలని అన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చెబుతున్నాయని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588